# నూతన వర్షోత్సవ దినం

*Durga Prasad Varanasi*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

దేవగన్నేరు పుష్పమీ దీవులందు
దివ్య సౌగంధ వీచికల్ దిశల నంప
తన్మయంబున సుస్వాగతంబు బల్కు
ద్వీపవాసుండ నేనయ్య దినకరుండ!

నూతన వత్సరోత్సవ వినోద విలాస విహార వేళలన్

భూతలవాసులందరును భోగ కలాపములందు తేలుచున్

సేతురహో ప్రతిజ్ఞలవి సేయగ నెంచని భావమందు సం

ధాత రమాపతిన్ గొలిచి ధాత్రికి శాంతిని గూర్చ నెంతురే!

నిన్న సంవత్సరాంతమనియుచు నెంచి

నేడు సంవత్సరాదియనియు గణించి
మోహమూర్ఛత నొందెడి మూఢులైన
మనల దిలకించి నవ్వేను దినకరుండు!

నిన్నటిదగుబుణంబెల్ల నేడు మిగుల

నిన్న నేడన్న భేదంబు నిజము గాదు.

నిన్నయే నేడుగాన్ నేడు నిన్న గాదె?

ఎటుల సంభవ మీక్రొత్త నేడనంగ?

దినకరుని దరిజేరేటి దినమనంగ
నది డిసెంబరు నెలలోన నవధరించు
జనవరిన్ మొదటి దినము సంవత్సరపు
ప్రధమ దినము గాబోదురా పృధివి కెపుడు!

Post your comments on this article